# జమీన్‌రైతు

2 అణాలు  'THE ZAMIN RYOT'

| సంపుటి 21 | సంపాదకుడు:<br>నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 12 |
| --- | --- | --- |


'నెల్లూరు జిల్లాలో చూడదగిన
దేదైనావుంటే అది
శ్రీ కస్తూరిదేవి విద్యాలయమే'

— బాపూజీ.





భారతజనని
మాత కస్తూరిబాయి.
ఈమె పేరనే
**1923** లో ఈ విద్యా
లయము స్థాపింప
బడినది

★

ఖద్ద రాంబరధరం గాంధీం,
సత్యాహిం సైక శోభితం
ప్రసన్నవదనం ధ్యాయే
త్సర్వ కార్యేషు సాధనం.

★

★ శ్రీ కస్తూరిదేవి విద్యాలయమునకు సాయపడండి ★

# ★ శ్రీ సుబ్బులక్ష్మి పాటకచ్చేరి వీరి అధ్వర్యముననే ★





ఎడమవైపు: మన ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామిరాజాగారు
కుడిప్రక్క: మన ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు

★



50 వేల రూపాయలు శాశ్వతనిధికి విరాళ మిచ్చి, విద్యాభ్యుదయానికి నిరంతరం కృషి చేస్తున్న శ్రీ తిక్కవరపు రామిరెడ్డి



1923లో విద్యాలయం స్థాపనచేసి, నేటికిని ఆపతాన్ని అధిరోహించి, ఆరాధిస్తున్న శ్రీమతి పొణకా కనకమ్మ



1950 సంవత్సరం స్కూలు ఫైనల్ విద్యార్థినులు, టీచర్లు



1949-50 సంవత్సరంలో హాస్టలు విద్యార్థినులు, ఉపాధ్యాయినులు.



విద్యాలయ కమిటీ సభ్యురాలు
డాక్టర్ లక్ష్మి

★



విద్యాలయ కమిటీ కార్యదర్శి
శ్రీ రేబాల దశరథరామిరెడ్డిగారు
ఎం. ఏ. బి. యల్.

కస్తూరి దేవి విద్యాలయ సహాయార్థం

**2-4-50,** ఆదివారం, సా. **6** గం.

విద్యాలయమున నిర్మించియుండు ప్రత్యేక పందిరిలో

శ్రీమతి

# సుబ్బులక్ష్మి పాటకచ్చేరి

మన ప్రధానమంత్రి
గౌ|| శ్రీ పి. యస్. కుమారస్వామిరాజాగారి
అధ్వర్యమున

మన ఆర్థికమంత్రి
గౌ|| శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి
అధ్యక్షతను



సంగీతరత్న:
శ్రీ టి. చౌడయ్యగారు — ఫిడేల్ ★ కల్పాతి:
శ్రీ రామనాథన్‌గారు — మృదంగం

శ్రీ విల్వాద్రి అయ్యర్‌గారు — ఘటం

మైక్ – లౌడ్‌స్పీకర్ ఏర్పాట్లు, టిర్చి రేడియో సేల్సు & సర్విస్‌వారు గావింతురు.





స్కూలు పాత భవనాలు

# శ్రీ కస్తూరిదేవి విద్యాలయానికి అన్నివిధాల సాయపడి స్త్రీవిద్యకు ప్రోత్సాహమివ్వండి

## —శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి విజ్ఞప్తి

మహాత్ముని మహోదయ నిరాకరణోద్యమ త్యాగాగ్ని గుండమునుండి 1923 లో మాతా కస్తూరిదేవిపేర వుద్భవించిన జాతీయ బాలికా పాఠశాల విద్యాసంస్థ యీవిద్యాలయం. ప్రభుత్వ సహాయము వచ్చేవరకు అట్టి దేశభక్తులైన శ్రీ రాళ్లపల్లి రామసుబ్బయ్యలాంటివారి అధ్యాపకత్వంలో 1932వరకు జరిగి కనకమ్మగారు జైలుకు వెళ్ళ బద్ధులైన కారణంగా తగినప్రోత్సాహం లేక అప్పట్లో ఆగిపోయినది.

తిరుగా 16—7—44 న నెల్లూరుకు వెలుపల నెల్లూరు మద్రాసు ట్రంకురోడ్డుకు పడమర వైపు ఆనుకొని 20 యకరములు. విశాల రమ్య ప్రదేశమున ఒకపురాతన భవనంలో 60 మంది విద్యార్థినులతో వున్నత విద్యాలయంగా రూపొందించబడి పల్లెటూరి బాలికల విద్యాసౌకర్యార్థం భోజన వసతులతో రెసిడెన్షియల్ స్కూలుగానే ప్రారంభింపబడినది.

ముగ్గురు విద్యార్థినులతో వుపక్రమింపబడిన హాస్టలు నేడు 50 మంది బాలికలచే నిర్వహింపబడుచున్నదని తెలుపుటకు సంతోషించుచున్నాము. ఈహాస్టలు భవనాది సౌకర్యములకు యిప్పటివరకు రు. 50 వేలు వెచ్చించియున్నాము. ఈవిద్యాలయ బాలికలకేగాక నెల్లూరులో ఫస్టుగ్రేడ్ కాలేజీవున్నందున, బైటనుండి వచ్చి చదువు కాలేజీ విద్యార్థినులకు, ట్రెయినింగ్ స్కూలు విద్యార్థినులకుగూడా మాహాస్టలులోనే అవకాశమిస్తున్నాము. హాస్టలులో అవకాశాన్ని బట్టి కొందరు హరిజనాది బీద విద్యార్థినులకు వుచిత భోజనాది సౌకర్యములుగూడా కల్గించియున్నాము.

ప్రస్తుతము యీ స్కూలులో 320 మంది విద్యార్థినులవరకు చదువుచున్నారు. ఇందులో 50, 60 మంది హరిజన విద్యార్థినులుగూడా కలరు. ఈవిద్యాలయమున డొమెస్టిక్ సైన్సు, డ్రాయింగు, సంగీతము, కుట్టుపని హిందీ, చర్కా మున్నగు వాటిలో శిక్షణయొసగబడుచున్నది. పెయింటింగ్ గూడా ప్రారంభించి మధ్యలో ఉపాధ్యాయిని నిల్చిపోవుటచే ప్రస్తుతము ఆగియున్నది. వచ్చే సంవత్సరము తిరుగా పెయింటింగ్, డ్యాన్సు గూడా ప్రవేశపెట్టవలసియున్నది. దీనికనుబంధముగా కళాపీఠాన్ని నెలకొల్పవలెననిగూడా ప్రయత్నమున్నది.

టవున్ లో దూరమునుండి విద్యార్థినులు వచ్చుటకు 10 వేలు వెచ్చించి మోటారు వ్యాన్ సౌకర్యముగూడా కల్గించియున్నాము.

ఉదారహృదయుల సహాయంతో దీనిని కాలేజి చేయవలయుననెడి సంకల్పముగూడా కలదు.

స్కూలుకు పాత భవనము చాలనందున కొన్ని పాకలలోగూడా కొన్ని సెక్షన్లు జరుగుచున్నవి. భవనము పాతదైనందునను, యిది స్కూలుకు చాలనందునను స్కూలుకు సరిపడదని విద్యాశాఖోద్యోగులు సలహా యిచ్చియుందునను, యిది స్కూలుకు ప్రభుత్వము వారిచ్చిన ప్లాను ననుసరించి నవీన పద్ధతులతో 1 లక్షా 10 వేల ఖర్చుతో స్కూలుకు క్రొత్త భవనము నిర్మింపదలచినాము. ఈ భవనమునకు మాజీ విద్యామంత్రి శ్రీ అవినాశిలింగం చెట్టియార్ గారిచే తే 9—9—46 న శంకుస్థాపనము చేయబడి, 1949 ఏప్రిలు నుండి కట్టడము ప్రారంభించినాము. 10, 14 అడుగుల వరకు కట్టడము పని సాగినది, సాగుచున్నది.

దీనికి మేనకూరు బలరామిరెడ్డిగారు 10 వేలు వేలూరు సంజీవప్పనాయుడుగారు 6 వేలు, స్వర్గీయ శిబాల పట్టాభిరామిరెడ్డిగారు 3 వేలు, బక్కా బలరామిరెడ్డిగారు తన తండ్రి కోదండరామిరెడ్డి గారిపేర 5 వేలు, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు తన అన్నగారగు స్వర్గీయ చంద్రశేఖరరెడ్డి గారిపేర 5 వేలు, యీ విధముగా కొందరు దాతలు విరాళములిచ్చి సాయపడియున్నారు. ఈ నిర్మాణం పూర్తియగుటకు ప్రభుత్వం వారిచ్చు గ్రాంటుగాక యింకా కనీసం 40, 50 వేల రూపాయల వరకు కావలసియున్నది.

పై విద్యా విధానాభివృద్ధికి, పాతభవనము రిపేరుచేసి హాస్టలును అభివృద్ధిపరచుటకు, క్రొత్త స్కూలుభవనము పూర్తిచేయుట మున్నగు కార్యములకు మాత్రం కనీసం 1 లక్షా 50 వేల రూపాయలు కావలసియున్నవి.

మనరాష్ట్రంలోని 12, 13 బాలికల హైస్కూళ్లలో ప్రైవేటు అధ్వర్యముక్రిందను, జాతీయ దృక్పథంతోను నడపబడు బాలికల హైస్కూలు యిదొక్కటే కనబడుచున్నది. [ తక్కినవన్నీ క్రైస్తవమిషనరీలక్రిందనున్నవి.] భారతదేశంలో మాతా కస్తూరిబాయి పేరట స్థాపించిన విద్యాసంస్థలలోగూడా యిది ముఖ్యమైనది. కావున ఇది ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించినదేగాని, ఒక్క నెల్లూరు మండలమునకు సంబంధించినది కాదు.

కావున ఉదారహృదయులగు స్త్రీ పురుషులెల్లరును ముందడుగువేసి అన్నివిధాల సాయపడి స్త్రీవిద్యకు ప్రోత్సాహమిత్తురుగాకయని ప్రార్థన.

ఇట్లు

తిక్కవరపు రామిరెడ్డి

---

## కస్తూరిదేవి విద్యాలయం సర్వాంగసుందరంగా సర్వతో ముఖాభ్యుదయంతో సర్వకళాశాలయై ప్రవర్ధమానం కాగలదు

★★★ లక్ష్మీబాయమ్మ ★★★

తెలుగుదేశంలో మహత్తరమైన ప్రతిభతో జీవస్యంగా వర్ధిల్లుతున్న శ్రీ కస్తూరిదేవి విద్యాలయము స్వతంత్ర భారతదేశములో ఉన్నత విద్యాలయాల అగ్రశ్రేణిలోనిలుస్తుంది. విద్యాలయ స్థాపకులు శ్రీ పొణకా కనకమ్మగారు తెలుగు స్త్రీలలో ఒక నవశకం. ఆమెసంకల్పం అమోఘ

—కొనసా 12 పేజీలో



ప్రస్తుత హాస్టలు



నిర్మాణంలోవున్న క్రొత్త బిల్డింగు

శ్రీ కనకమ్మగారి సందేశం

# ఈశ్వరకృపచే మా ఆశయాలన్నీ నెరవేరి భావిఅభ్యుదయం సర్వోదయంగా ఉజ్వలమై విలసిల్లగలదని ఆశిస్తాము

ఏదేశం సౌభాగ్యానికైనా, ఏజాతి అభ్యుదయానికైనా విద్య, విజ్ఞానం, సంస్కృతి తొలిమెట్లు. సత్యము ప్రేమ త్యాగము జీవసూత్రాలు. ఇవి పరస్పరం అవినాభావంగా పెనవైచుకున్న ప్రాతిపదిక మీదనే భారత భూమి విశిష్టత నిలిచింది. భారత సంస్కృతి ప్రపంచానికే గురుపీఠం పెట్టగలిగింది. యుగయుగాలుగా భారతవర్షాన్ని మహోన్నత శిఖరంపై మణికిరీటంగా తేజరిల్ల చేసిన ఈ దివ్యశక్తి భారతజనని ఏనాడూ పూర్తిగా కోల్పోలేదు. కాలగర్భంలో అది ఇంచుక మరుగుపడిందేకాని! అది సహోజ్వలంగా పునః ప్రత్యక్షం అవుతూనే ఉన్నది. ఈ ధర్మ ప్రతిష్ఠాపనమే శ్రీ గాంధి మహాత్ముడు ఆచరించినాడు. స్వాతంత్ర్య ప్రబోధంతో జాతీయోద్యమం ప్రారంభించినాడు. జాతీయ విద్యానిర్మాణానికి నాంది జరిగింది.

భారత స్వాతంత్ర్య శంఖారావం మొదటి పిలుపులలోనే ఉద్భవిల్లిన అనేక జాతీయవిద్యాపీఠాలతోపాటు మా కస్తూరిదేవి విద్యాలయము కూడా జనన మొందింది. భారతజాతీ యౌన్నత్యానికి భారత స్త్రీల ఉన్నతి ప్రధానమని, భారతస్త్రీల ఉన్నతికి స్త్రీ విద్య ముఖ్యమని అట్టి స్త్రీ విద్య పవిత్ర లక్ష్యాలతో, ఉత్తమ ఆదర్శాలతో పునర్నిర్మాణం జరుగవలెనని ఉద్బోధించిన మహాత్మాజీ మహాదాదేశం మాకీ విద్యాలయస్థాపనకు జనమూ జీవమూ ఇచ్చినది. ఆ ఉన్నతదృష్టితో ఈ విద్యాసంస్థ శ్రీ కస్తూర్బా పేరుతో వెలసింది. శక్తికొలది సేవ చేశాము. మిత్రులు సర్వథా సహకరించారు. అధ్యక్షులు శ్రీ రామిరెడ్డిగారు అన్నిటికి పెద్దమైమాకొక పెద్దఅండయై నిలిచారు. ఇది శుభోదయము. మా విద్యాలయము ఇంత ఉన్నతికి వచ్చింది. ఈశ్వర కృపచే మా ఆశయాలన్నీ నెరవేరి భావి అభ్యుదయం సర్వోదయంగా ఉజ్వలమై విలసిల్లగలదని ఆశిస్తాము.

---



శ్రీపాటూరు బాలసరస్వతమ్మగారు విద్యాలయ ప్రారంభములో ప్రథమ ఉపాధ్యాయినిగా పనిచేసిన విదుషీమణి

## విద్యాలయానికి బీరువలు పుచితంగా యిచ్చినవారు

| | బీరువలు |
|---|---|
| 1 శ్రీ తిక్కవరపు పిచ్చమ్మగారి పేర శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు | 1 |
| 2 శ్రీ కలిమిలి వెంకట్రమణయ్యనాయుడు గారు— | 1 |
| 3 శ్రీ దబ్బ గురుస్వామిశెట్టిగారు కుమార్తె పేర— | 1 |
| 4 శ్రీ వెంకట్రామయ్యగారు (టీచరు) పుస్తకాలతో— | 1 |
| 5 శ్రీ బెజవాడ బాలశంకరరెడ్డిగారు | 1 |
| 6 శ్రీ కట్టమంచి రంగస్వామిరెడ్డిగారు.— | 1 |

## విద్యాలయమునకు సహాయపడిన దాతలు

| | |
|---|---|
| 1 శ్రీ రేబాల కోదండరామిరెడ్డి ధర్మ సంఘం వారు బిల్డింగు నిధికి | 9 వేలు |
| 2 శ్రీ మేనకూరు బలరామిరెడ్డిగారు బిల్డింగు నిధికి— | 10 వేలు |
| 3 శ్రీ వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు అన్న సుందరరామిరెడ్డిగారిపేర గదికి రు 2 వేలకుగా యిచ్చినది— | వెయ్యి రూపాయలు |
| 4 శ్రీ నాపూరు సౌందర్య రాజమ్మగారు— | వెయ్యి రూ. |
| 5 శ్రీ వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రులువారు— | 5 వందల రూ. |



ఈ యీ విద్యాలయమునకు ఆదర్శప్రాయుడగు పుపాధ్యాయుడుగా, గాంధీగారి నిజమైన శిష్యుడుగా పేరుపొంది, చివరకు క్షయవ్యాధిలో నివంగతులైన రాళ్లపల్లి రామసుబ్బయ్యగారు.

## విద్యాలయమునకు వాగ్దానము చేసినవారు

1 శ్రీ అత్తివారిశ్రీ వెంకట్రామరెడ్డిగారు ఒక గదికి (అయిదు 5 వేలు)

2 శ్రీ కూనటి కోదండరామిరెడ్డిగారు ఒక గదికి 5 వేలు

3 శ్రీ వి. నాగయ్యగారు (సినిమా ఆక్టరు) 2 వేలు

---

## నెల్లూరులో మంచి యిల్లు అమ్మకము

నెల్లూరులో మంగలివీధి కొనన, కాపువీధికి ఆనుకొని 13/97 నెంబరు యిల్లు, 6 అంకణములు మిద్దె, పైమిద్దె కొట్టిగా పూరిపాకా, కొళాయి అన్ని వసతులు గలది అమ్మబడును. ట్రంకురోడ్డు, బజారు, రైల్వేస్టేషనులు, ఆఫీసులు, స్కూల్సు అన్నిటికి అందుబాటులో నున్నది. త్వరలో అమ్మబేయబడును.

వివరములకు: —కూనిలి రంగనాయకులు, కావలి.



వెన్నెలకంటి రాఘవయ్యగారు, విద్యాలయ ప్రారంభ ప్రోత్సాహకులలో ఒకరు



శ్రీ మేనకూరు దశరథరామిరెడ్డిగారు విద్యాలయ కమిటీ సభ్యులు.


## కుష్ఠు - బొల్లి

శోభిరా మేహామచ్చలు - సెగ - పవాయి వ్యాధులకు గ్యారంటీచికిత్స.
క్యాటలాగు ఉచితము
బి. వి. రెడ్డి అండ్ కో.,
"భాస్కర-రామనిలయము"
గోపాలపురం ::: తూర్పు గోదావరి.

## గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసి, రాజమండ్రి.


పరిశ్రామ మంత్రి
## శ్రీ కుమారస్వామిరాజా
ఆర్థికమంత్రి
## శ్రీ గోపాలరెడ్డి
గారల కార్యక్రమం

—※—

ఏప్రిల్ 2 తేది:

| | |
|---|---|
| ఉ. 10 నుండి 12 వరకు | జిల్లా రైతు కాంగ్రెసు సభ. టవును హాలులో |
| ,, 12 ,, సా. 2 ,, | శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి ఆతిథ్యము విశ్రాంతి. |
| సా 2 నుండి 3 ,, | సంప్రతింపులు. పబ్లిక్ సంస్థల సందర్శనం. |
| ,, 3 ,, 4 ,, | టౌను హాలులో నెల్లూరు జిల్లాబోర్డు మ్యునిసిపాలిటీవారి సన్మానములు. |
| ,, 4 ,, 5 ,, | బహిరంగసభ. |
| ,, 5 ,, 5-45 ,, | రేబాల లక్ష్మీనరసారెడ్డిగారిచే నిర్మింపబడిన రోమను కాథలిక్కు ఆసుపత్రిలోని ప్రసూతి వార్డుకు ప్రారంభోత్సవం—టీపార్టీ. |
| ,, 6 ,, 9 ,, | శ్రీకస్తూరిదేవి విద్యాలయంలో శ్రీమతి యం. యస్. సుబ్బలక్ష్మిగారి పాట కచ్చేరి. |

రాత్రి 9 గంటలకు— నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులవారిచే కో-ఆపరేటివుబ్యాంకి మిద్దెపై విందు.

---

## రేపల్లె డి॥ ము॥ కోర్టులో
## O. S. No. 297 of 49.

కస్తూరి వెంకటసీతారామయ్య —వాది.
కస్తూరి ఆదినారాయణవగైరా —ప్రతివాదులు.

1.వ ప్రతివాది: కస్తూరి ఆదినారాయణ
3.వ ప్రతివాది: కస్తూరి ఆంజనేయులు

యీ నెంబరు దావాలో 1, 3 ప్రతివాదులకు దావానోటీసునిమిత్తం 8—4—50 తేదికి వాయిదా చేసినారు. సదరుతేదిన పగలు 10 గంటకు ఆక్షేపణలు తెలియచేసుకొనవలయును.

—ఉపద్రష్ట సూర్యనారాయణ—వాదివకీలు.


## మద్రాసులో
## నెల్లూరు లాడ్జి
188, గోవిందప్పనాయకవీధి,
జార్జిటవున్

మద్రాసుకువచ్చే ఆంధ్రులకు సరియైన వసతులతో భోజనసదుపాయము చేయుచున్నాము. కావున అట్టివారి సదుపాయార్థం మేము పైపేరుతో హోటలుస్థాపించినాము. శాస్త్రోక్తభోజనం—గదులు—స్నానాదికి వేడినీళ్లు—అన్నివసతులు వున్నవి.

తమ ఆగమనమును కాంక్షించుచున్న మీవాడు

యేల్చూరు హజరతయ్యశెట్టి

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

**I. A. 174 of 50 O. S. 133 of 50**

వాకలపాటి సుందరరామిరెడ్డి —వాది.

1. అన్నంరెడ్డి వెంకటసుబ్బమ్మ వగైరా —ప్రతివాద్లు.

వాది యీ నెంబరు దావాను General body of Creditors తరఫున representative Capacityలో వ్యవహరించుటకు పర్మిషన్ కోరి పిటీషన్ దాఖలు చేసియున్నందున నోటీసునిమిత్తం తే 27—3—1950 కి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణలుగలవారు వాయిదా నాట కోర్టుహాజరై తెల్పుకోవలసినదిగా తెలియపర్చడమైనది. —వి. వీరాస్వామినాయుడు, వాది అడ్వకేటు.

## నెల్లూరు సబ్ కోర్టులో

**O. S. No. 133 of 49.**

బెజవాడ వెంకటకృష్ణారెడ్డి —వాది.

1. పట్నం పట్టాభిరామరెడ్డి —ప్రతివాద్లు.

యీ నెంబరున వాదిపేరటికి ప్రతివాదులు వ్రాయించియిచ్చియుండు ప్రాంసరినోటు తా॥ అసలుఫాయిదాలు రాబట్టుకొనుటకు సదరు ప్రతివాదులమీద దావాచేసినందుకు సదరు దావాలో 1-వ ప్రతివాదికి యెన్నిపర్యాయములు దావా నోటీసులు పోయినను జారీచేసుకొనక వృథా కాలయాపన చేయుచున్నందున సదరు ప్రతివాదికి యిస్తెహారుమూలకమున జారికాగలందులకుగాను తే 18–4–50 కి వాయిదా వేయబడియున్నది. గాన వాటివాయిదా మేరకు ప్రతివాదికి ఆక్షేపణ ఉన్న తెలుపుకోనవలెను.

—కేశాల భరద్వాజ రామరెడ్డి—వాదివకీలు.

## స్థిరాస్థి వేలం

### కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం 52 / 1949 ఇ. పి. 316 / 49

ఆత్రేపల్లి పట్టాభిరామిరెడ్డి — బుచ్చిరెడ్డిపాలెం, కోవూరుతాలూకా ... —వాది.

కాటంరెడ్డి కిష్టారెడ్డి — బుచ్చిరెడ్డిపాలెం, కోవూరుతాలూకా ... —ప్రతివాది.

యీ క్రింది పట్టాదాఖలా స్థిరాస్థిని 4–4–50 తేదీన కావలికోర్టుయెదుట వేలంవేయబడును.

—: ఆస్థివివరం :—

నెల్లూరురిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టులా కా బుచ్చిరెడ్డిపాలెం సబురిజిస్ట్రరులో చేర్చి కోవూరు తా॥ చవ్వేరుగ్రామంలో:- ప్రతివాదికి హక్కు అనుభవము గల నెం 160 రు పట్టా కోరుమెట్ట సర్వే నెం 669 రు యె 0–97 ట్లు శిస్తు రు 2–0–0 లు గల భూమి. సర్కారుపాట రు 500–0–0.

వేలంవాయిదా తే 4–4–1950 ది.

యం. వెంకటనారాయణయ్య—ప్లీడరు.


ఎవరమ్మా తయారుచేసింది?
నమ్మకమయిన నగలవర్తకు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
చిన్నబజారు నెల్లూరు


# ఉగాది

❊ ❊ ❊

## శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు

జననీ! శ్రీ భారతావనీ! ఇది అపర్వస్వతంత్ర్య పుణ్యాహావచన విన్యాసము, వేళపించితిమి త్రిలింగతోక్కటి కలశిఖరతల్, వివిపించంగదె లావిమానవ సుఖవిచ్చిన్న కైవల్యసాధనము, గాంధిముపోవిన్న నవనీతప్రీతి ముగ్ధితము.

చీకట్లు చీరివిచ్చెను తూర్పురేఖలు
తెల్లవారెనటంచు
తిలకించి పులకించి,

ఉయ్యాలలూగు ప్రియ్యాపకన్యకకాళ్ల
కడియాల నృత్యమా
కాంక్షించి కాంక్షించి

దిక్కులే యెలుగిన నిక్కికూలించు పుల్గుల మేలుకొలుపులకు
పలపెత్త కలలెత్తి

తరణి తరుణస్మేరకిరణాలలో స్వతంత్రో దయావక్ర్యతంబు
నూవాంచి గావాంచి,

గట్టెక్కినట్లు, స్వర్గము నందుకొనినట్లు
తలపోతలనుమున్గి, తలపులన్నీ తెలిచి
మత్తిల్లి, మైమలిచి, మ్రాగన్ను వేసాము
ఇంటా బయటచూడు, మేమింక జాగ్రత్త!

బంగారుముద్దలకు ప్రాణాలువిడిచే మహాకోటీశ్వరులచూపు
సూదిగాతిరగాలె,

చీకటి బజార్ల సిరులు పోగులుచేయు
వర్తకుల నడతలో
పంకరలుతీరాలె,

లంచాలుమరిగి కల్మషమైన అధికార్ల
మనుగుబొందలవాలు
మొదలంటఊడాలె,

పుట్టింటికే చిచ్చుపెట్టు పెనురాకసుల
ఇనుపగుండెల తిత్తు
లిగురులై విరియాలె

కూటికై అల్లాడి గుడ్డకై అర్జాడు
జనఘోష పగబాటి నన్నుగారవిలి, ప్రచండమైమండితే చల్లార్పగారాదు—
కాదోయి ఇది భేదవాదాల సమయంబు.

చైత్రురే పల్లవించగ వసంతములాడు
నీ నూగుమీసాల
నిగ్గైనప్రాయంబు.

గ్రీష్మవల్లికలు రాగిల్లి పుష్పింపగా
వానవల్ పుడియు నీ
వాలారు జవ్వనము

శ్రావణ సోత్రత్ర రంగ భంగినిపొంగు
నీ తనూపొడాము
నీ వరదాతరుణంబు

శారదాశ్రీయ వికస్వర సహస్రారిమగు
నీ విరత దీవశ్రీ
విర్మాహారిసయమ్ము.

వరుచు పోకిళ్లలో బుదురు తోపిళ్లలో
మగ్నమై, మిరితమై, ప్లావమై మాయునే
నడుమవాడ! స్వతంత్ర భారత జాతియుదా!
తరతరాల విపత్తు తప్పింపలేవోయి!

# చిత్రజగత్

[13-వ తేదీ కొరకు]

[illegible]

సినిమావార్తలు

సారథీవారి

## అగ్నిపరీక్ష

### ప్రారంభోత్సవం

సారథీ ఫిలిమ్సువారు ఇన్నాళ్లకుగా మరల కార్యరంగంలోకి వచ్చారు. వీరి క్రొత్త చిత్రం "అగ్నిపరీక్ష" ప్రారంభోత్సవం, ఈనెల 19 తేదీ సమ్మూర్తీ స్టూడియోలో జరుపబడింది. మద్రాసు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు "స్విచ్ఆన్" చేశారు.

[illegible]

"అగ్నిపరీక్ష" జానపద చిత్రమని, తెలుగు తమిళ భాషల్లో తయారుచేస్తారని, శ్రీ మాణిక్యంగారు డైరెక్టుచేస్తారని, లక్ష్మీరాజ్యం ప్రధాన నటిగా వుంటుందని తెలుస్తున్నది. హీరో ఎవరైంది ఇంకా తెలియదు.

మాణిక్యంగారు ఎడిటింగ్ శాఖలో మంచిపేరు సంపాదించారు. "జ్యోతిష"కి ఎడిటర్ గా పనిచేసినవారే. "అగ్నిపరీక్ష"తో వీరు ప్రప్రథమంగా డైరెక్టరవుతున్నారన్నమాట.

సారథీఫిలిమ్సువారి, 'మాలపిల్ల', 'రైతుబిడ్డ', 'మాయలోకం' వగైరా చిత్రాలను ఆంధ్రప్రేక్షకులు మరచిపోలేరు. "అగ్నిపరీక్ష"ద్వారా వారు [illegible] నిలబెట్టుకోగలరని ఆశించవచ్చు.

### "లైఫ్ (జీవితం)"

[illegible] "లైఫ్"ను తెలుగులోకూడా తయారుచేస్తున్నారు. తెలుగు చిత్రంలో శ్రీ [illegible] ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు. [illegible] ప్రప్రథమ చిత్రం [illegible] చాలా [illegible] సంపాదిస్తున్నది.

## వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

బ్రాంచి: ట్రంకురోడ్డు – నెల్లూరు.

## ధాతువృద్ధికి

* ఆనందరసాయనము

* సీసా 1-కి రు 5-0-0

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,

ట్రంకురోడ్డు—నెల్లూరు



## శాస్త్రీయమైన భృంగామలకతైలం

కల్పాశ్రమము — నెల్లూరు

పాత్రుడుగారి **బాలసంజీవిని (Regd.)**

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి – మైలాపూరు – మదరాసు–

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల – తూర్పువీధి.

తిరువనాపల్లి బ్రాంచి: 16, పుల్లియార్ కోయిల్ వీధి – తెప్పకుళం. P.O.

— అన్ని మందులషాపులలోను దొరుకును —

## విటాసోల్ అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతరక్తప్రదరము–ఋతుశూలలు–ఋతుబద్ధము–నడుమునొప్పి–విద్రిలేకుండుట–బలహీనము మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును—

వెల సీసా రు 2—8—0 లు

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు—ట్రంకురోడ్డు :: నెల్లూరు

## చీనీ–మామిడివగైరా తోపుల ఫలసాయం యాలం

కోట & గూడలి – రయిటరుసత్రం వగైరా గ్రామములలో వుండు శ్రీ దువ్వూరు నారాయణరెడ్డిగారి యిలాకా తోపులలో యుండు మామిడి – చీనీ – సపోటా – టెంకాయలు వగైరాల ఫలితమును 1950 సం॥మునకు కోటగ్రామములో రెస్టుహౌస్ వద్ద తే 29-3-50 దిన పగలు 12 గంటలకు బహిరంగవేలం జరుపబడును. పాడదలచినవారు కోటలో శ్రీ నారాయణరెడ్డిగారి ఆఫీసువద్ద వివరములు తెలుసుకొనవచ్చును.

—కొడవలూరు పిచ్చిరెడ్డి.


# లోకాభిరామాయణం

— చండి జగన్నాథం —

సముద్రంలో వున్నంత అటంశక్తిని కనిపెంచగలిస్తే, విశ్రాంతిపోతారు. ఈ భూప్రపంచంలో వుండేటవానికి రాబోవు మాయిలోట్ల సంవత్సరాల కాలానికి సరిపోయేశక్తిని సముద్రంలోని హైడ్రోజన్ ద్వారాతీసి, ఉపయోగించవచ్చునని సుప్రసిద్ధుడైన ఒకవిజ్ఞాని ప్రకటించాడు. ఆయన పేరు సామ్యూయల్ ప్రొఫెసర్ మార్కస్ ఓలిఫాంట్. అటంశక్తి పరిశోధనలు చేసినవారిలో ఈయన అగ్రశ్రేణికి చెందినవాడు.

ఐతే అటంయుద్ధం రాకుండా చేయగలిగితే అని ఆయన అంటున్నాడు. అట్టియుద్ధం రాకపోతే, సముద్రంలోనిశక్తితో ప్రపంచాన్ని ఉద్ధరించవచ్చునని ఆయన అభిప్రాయం.

ప్రస్తుతం వైద్యంలోకీ, వ్యవసాయంలోకీ, రసాయనాలలోకీ పనికివచ్చే కొన్ని రేడియో ఆక్టివ్ బైప్రాడక్ట్స్ (అప్రాధాన్యమైన వస్తువులు) అటంబాంబు ఫాక్టరీలలోనుంచి తయారవుతున్నయనే మాటలు కుంటిసాకులు అని ఆయన అభిప్రాయం. అటంబాంబు తెలియక మునుపే, అట్టి పదార్థాలను అటంశక్తిలోనుంచి పుట్టించే విధం విదితమైనదని ఓలిఫాంట్ అంటున్నాడు.

సాలెపురుగు గూటిదారంలోని అటములను (అణువులను) దగ్గరగాచేర్చి నిర్మాణంచేస్తే, అసగా న్యూక్లియస్‌లో వున్నంత కట్టుదిట్టంగాచేస్తే, ఒక యుద్ధనౌకను బంధించేశక్తి ఆదారముసకు కలుగుతుంది. ఈసంగతి ఓలిఫాంట్ తెలియచేసినాడు.

ప్రథమంలో బ్రిటన్‌లో అటం పరిశోధన చాలా జరిగిందట. కాని బాంబుతయారీవచ్చేసరికి అంతర్గత్వం అమెరికాయే వెచ్చించవలసి సిద్ధపడింది గనక, పరిశోధన కేంద్రాలు అక్కడనే ఎక్కువగా ఏర్పడినవి.

★

నేపాల్ రాజ్యానికి నెహూగ్రియిచ్చిన హితవు చాలమంచిది. కాని ఇండియానుంచి తిరిగివెళ్లిన నేపాల్ రాజ్యప్రతినిధి, సంస్థానంలోని ప్రజా ఉద్యమంతో సానుభూతిని వెల్లడించిన యిద్దరు రాణాల ఆస్తులను వశపరచుకునే సర్క్యులరుం జారీచేయించాడని వింటున్నాం. నేపాళంమీద అవతలినుంచి రష్యా - చైనాలు (టిబెట్ మీద ధ్యానం లక్ష్యంచేసినట్లే) ఒకకన్ను వేసివున్నారు. అందుచేత బ్రిటిష్ అమెరికాలు నేపాళంలో రహస్యంగా చాలాకథ నడిపించినవి. ఇదంతా తెలుసుకొని, ఇండియాప్రభుత్వం నేపాల్ ప్రతినిధిని పిలిపించి, సంగతి సందర్భాలు మాట్లాడి పంపడం జరిగింది.

నేపాళంలో ప్రజారాజ్యం ఏర్పడి, విశేష కొర్కెలు ఏవీలేకుండా చేయగలిగేందుకు కనిపెట్టడం భారతప్రభుత్వ కర్తవ్యం.

★

నెహ్రూ, లాయకత్ అలీ సంయుక్తప్రకటన విలువఏమంత? ఎంతవరకు అది అమలుజరిగితే అంత.

ఈవిషయమై నెహ్రూ నెమ్మదిగా అలోచించి పనిచేయడం బాగానేవుందిగాని, అయిన ప్రకటనలోని పదజాలం విశేషంగా మన్నిక లేకున్నదిగాని, తాత్పర్యంగల ఒకవాక్యం నిర్ధారణగావుండా అంటూలో అని చెబితే, ఆయన కష్టంమీద గాని కనిపించదు.

ఇటువంటి సమయంలో ఆశీర్వమైన ప్రకటనలకంటె స్పష్టమైన నాల్గుపంక్తుల ప్రకటనలు ఎక్కువ శక్తివంతంకాగలవు.

ఏమైనా ఆశాక్రస్తే పనికిరాదు.

★

ఇటలీనుంచి శుభవార్త అందినది. ఆ దేశాన్ని పాశ్చాత్య దేశములోకెల్లా కమ్యూనిస్టు ప్రభుత్వం విఫలమైన తర్వాత, దేశంలో కలిగిన పరివర్తన విషయమై మనకు ఏమీ తెలియలేదు.

గ్రీసులోకెల్లా కమ్యూనిస్టులు నిర్మించే ధనవతుల, భూస్వాముల రాజ్యం ఇటలీలో వస్తుందని అనేకులు భావించారు. అట్టిదని జరగకపోవడం చాల మంచిదైనది.

ఇటలీలో భూమి సంస్కరణలు ప్రకటిస్తూ, ప్రభుత్వం ఒక నిష్పక్షపాతమైన ఆరంభించింది.

మూడు వారాల క్రితం మంచి పొలంకేసే రైతులు భూమలను ఆక్రమించారు. పోలీసు మీదికి వెళ్లి అక్కడే పూర్తిగా ఒక మహత్తైన పోరాటాగ్రం ఆరంభించినారు. ఎంతలో ఈ ప్రభుత్వ ప్రకటన వెల్వడింది.

37 లక్షల 50 వేల ఎకరాలభూమిని పెద్ద ఎస్టేట్లలోనుంచి తీసి 2 లక్షల 50 వేల రైతు కుటుంబాలకు ప్రభుత్వం పంచిపెట్టింది.

ఇకమీద ఒకకోటి ఇరవైలక్షల లైర్ (ఇటలీ నాణెం) ఖర్చుపెట్టి పదేండ్లు వ్యవసాయాన్ని వృద్ధి కేసే పథకం ఒకటి నిర్మాణమైనది.

పరిహారం ఇవ్వకుండానే ఎస్టేట్లభూమిని తీసికోవడం సిద్ధాంతరీత్యా సాధ్యమేగాని, కొంతపరిహారం ఇవ్వవలసిందని ప్రధానమంత్రి చెప్పినాడు. పరిహారంలో సాతిక భాగంగానూ, మూడవ వంతు బాండ్లుగానూ ఇస్తారు. బాండు అయుర్దాయం 25 ఏండ్లు. —కొరవ 14 పేజీలో

## (5 పేజీకొరవ)

మైనది. నిష్కళంకమైన త్యాగము పెనవేసిన వారి జీవితచరిత్రలో కానికొక పాఠ్యగ్రంథము కాదగినది. దేశసేవలో ధన్యమైన ఆశిస్తే పరమలక్ష్యము మహోత్కృష్టమైన ఈవిద్యాలయ సర్వస్వము సావధానతపొంది చరితార్థమౌతున్నది. ప్రాపంచికులు అందుకున్న కస్తూర్బావిద్యాలయము ఆంధ్రదేశంలో ఒకఅమూల్యమైన జీవకళా ఖండమంటే అతిశయోక్తి కాదు. తెలుగునేలలో ఇంతచక్కని స్త్రీవిద్యాసంస్థ ఉన్నందుకు తెలుగుజాతి గర్వించాలి.

అధ్యక్షులు శ్రీ రామిరెడ్డిగారు విద్యాలయానికొన గొప్పనిధి. వారుసంపన్నులేకాదు. త్యాగసంపన్నులు. విజ్ఞానసంపన్నులు. ఈ సంస్థవే వారిమూలధనం. లక్షలకు పుణాదవేసి దారిలకు మార్గదర్శకమైంది. ఆయన ఈపల్లెలో ఎన్ని ప్రాకార్యాలకు అనేక విద్యాసంస్థలకు ప్రధాన వ్యక్తులైనవారు. కార్యకర్తలందరూ ఎంతో శ్రద్ధాసక్తులతో పనిచేస్తున్న విద్యాలయమొన్నతికి శక్తికొలది కృషిచేస్తూ ఇంతఅభ్యున్నతిని సాధించుటకు తోడ్పడుట ప్రశంసనీయము. ఈతరుణంలో అధ్యక్షులు శ్రీ రామిరెడ్డిగారు తమ స్వర్గీయ ధర్మపత్ని చిరస్మారకంగా సువర్ణకళాశాలకేమితో శాశ్వతచిహ్నం నెలకొల్పవలసి అట్టి మహాకార్యానికి పూనుకోవలెనని మావిజ్ఞప్తి.

విద్యాలయంవారి ఆశయాలు, సకల ఆదర్శంగా రూపొందగలవని తెలుగుతల్లి ఆశిస్సు, తెలుగువారి ఔదార్యం తోడై ఈశ్వరకృపతో శ్రీ కస్తూరిదేవివిద్యాలయం సర్వాంగసుందరంగా, సర్వతో ముఖాభ్యుదయంతో సర్వకాలమైన ప్రవర్ధమానం కాగలదని ఆశిస్తాము.



తిరుగుబాటులో 'శశి'గా పద్మిని



తిరుగుబాటులో 'అనూరాధ'గా కృష్ణవేణి

# పుల్లయ్యగారి 'తిరుగుబాటు' తియ్యగావుంది

## చిత్రసమీక్ష

మా విజయవాడ విలేఖరి

క్రొత్త సంవత్సరానికి తెలుగు సినిమా జగత్తుకు రాగిణీఫిలిమ్సువారి 'తిరుగుబాటు' కానుక అనే చెప్పాలి. తెలుగు చిత్రాలలో సర్వసాధారణమైన కొన్నిలోపాలు యీచిత్రంలో కనపడక పోవడమే పెద్ద విశేషం.

నిజానికి చిత్రం పేరు మాత్రం నేతిబీరకాయ వలె అయింది. 'తిరుగుబాటు' అనగానే విప్లవం అని ఊహించుకొనేవారు, ఏదో వర్గ పోరాటాన్ని చిత్రించే చిత్రమనుకొనేవారు చిత్రం చూచాక ఆశాభంగం పొందుతారు. వంశ గౌరవాన్ని కుటుంబ మర్యాదను కళంక పరచవద్దని కన్నీరు మున్నీరుగా ప్రాధేయపడుతున్న స్త్రీ హితోపదేశాలను నడమంతరపు సిరి పొంది, ధన మదాంధతతో ఒక పడుచుపిల్ల ఆట, పాటలకు మురిసిపోయి రహస్యంగా వివాహం చేసుకొని మోహాంధకారంలో తడుములాడుకుంటున్న ఒక మహానుభావుడు భర్తపై తిరుగుబాటు చేస్తున్నావు. అంటాడు. కథకు ప్రాతిపదిక అది. భారతదేశంలో శతాబ్దాలతరబడిగా మననంచేస్తూ వచ్చిన సనాతనసత్యాన్ని పునరుద్ఘాటిస్తుంది.

ప్రసాద్ అనే మధ్యతరగతి కుటుంబీకుడు మైకా గనుల కోసం తన ఆస్తినంతా పెట్టుబడి పెడతాడు. కాని ప్రయోజనం కనపడదు. కూలీలు పని మానేస్తారు; యింటి యజమాని అద్దె యివ్వని కారణంగా ఖాళీ చేయమంటాడు. భార్య ఆనందమయి, కన్నతల్లి, బాబు అనే యిద్దరు పిల్లలతో విశ్వాసపాత్రుడయిన నౌకరు వెంకన్న యింటివద్ద కాపురం పెడతారు. ఉగాదినాడు పిల్లలు యిద్దరు పాటలతో ప్రారంభమయిన చిత్రం వెంకన్న యింట్లో కాపురం పెట్టడంతో ప్రసాద్ ఆర్థిక పరిస్థితుల్లో వచ్చినలోటు అతనిజీవితంలోని సరసం ఘట్టాలు అతి శ్రద్ధగా చిత్రించబడ్డాయి.

తర్వాత లాభం లేదనుకున్న గని నుండి అభ్రకం బయట పడుతుంది. మళ్లీ ఒక్కసారి తిరిగిన ప్రసాద్ జీవితంలో పెద్దమార్పు వచ్చి పడుతుంది. మైకా వ్యాపారంలో వచ్చిన సిరులతో స్నేహితులు చుట్టూ మూగారు. ఆయన చేత ఇల్లు కట్టించి, గృహప్రవేశ మహోత్సవానికి అనూరాధ అనే వేశ్య నాట్యం ఏర్పాటు చేయిస్తారు. చివరకు ప్రసాద్ ఆమెను గాంధర్వంగా వివాహం చేసుకుంటాడు. ప్రసాద్ దైన్య స్థితిలో వున్నప్పుడు చనిపోవాలని అనుకొన్నప్పుడు హితోపదేశం చేసి ఆ ప్రయత్నం నుండి మరలి చేసిన జాక్ అనే స్నేహితుడు మాత్రం ప్రసాద్ ప్రవర్తన మార్చాలని ప్రయత్నం చేస్తుంటాడు. ఎలాగయితేనేం ప్రసాద్ను మద్రాసులో అనూరాధ యింటినుండి యింటికి రప్పించాడు. తన కాకే అనూరాధ కూడా హాజర్.

ప్రసాద్ భార్య ఆనందమయికి యింట్లో పరిస్థితులు దుర్భరమయి, మద్రాసుచేరి అనాథ శిశు శరణాలయాధ్యక్షుడు రామదాసుగారి ఆదరణ పొంది అక్కడే శరణాలయ యజమానురాలుగా చేరుతుంది. ప్రసాద్కు మాత్రం తన సంసారవిషయాలు రచ్చకెక్కడం అంటే అవమానకమయిన భయం. ఒకనాడు జరిగిన సంఘటన ద్వారా మైకా వ్యాపారి ప్రసాద్, జీవితం, ఆనందమయి నిస్సహాయిత, సతీత్వం మొదలయినవన్నీ పత్రికలో పడతాయి. ఏ విధంగానైనా ఆనందమయిని యింటికి తీసుకవచ్చేసి, యీ ప్రచారం ఆపాలనుకుంటాడు. మేనేజరు శంకరం పిల్లల కోసం దావా వేస్తే పిల్లలతోపాటు తల్లికూడా వచ్చేస్తుందని సలహా యిచ్చాడు. దావా వేసేరు; పిల్లలు వచ్చారుగాని, ఆనందమయి మాత్రం రావడానికి యిష్టపడలేదు.

చివరకు ప్రసాద్కు జబ్బుచేసినప్పుడు అనూరాధ అసలుతత్వం బైటపడుతుంది. అంతకు పూర్వము పిల్లలకు జబ్బుచేసినప్పుడు తల్లికర్థ అప్పగించడం మేలని సలహాయిచ్చిన వెంకన్నను అనూరాధ ఎత్తిపొడుపుమాటలచేత ప్రసాద్ వెంకన్నను కొట్టాడు. ఆ కారణంగా ఆనందమయిపట్ల చేసిన మాటిమాటాలచేత ఆమెను విడిచిపెట్టినందుకే మైకాగనికూలీలలో గౌరవం పోయింది. వెంకన్నను కొట్టడంతో కూలీలు పనిలోనికి పోమన్నారు. మళ్ళీ పరిస్థితులు మొదటికి వచ్చాయి. చివరకు అనూరాధ శంకరంతో వెళ్ళిపోతుంది. మళ్లీ ఆనందమయివచ్చి, రక్తదానంచేసి, భర్తను బ్రతికించుకుంటుంది. అంతా సుఖాంతంగా పరిణమిస్తుంది—

కథ ఎక్కడా ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోతుంది. సంభాషణలు సరళంగా, రసవంతంగావున్నాయి. కథలో జాక్ పాత్ర విచిత్రమైనసృష్టి; అవసరం కాకపోయినా, క్రొత్త అందాన్ని కల్పించింది. కాని శాస్త్ర విరుద్ధ ధోరణిలో సృష్టించబడ్డది. పామరులతోపాటు విద్యావంతులకుకూడా ఊపుపోతుంది. వినువు రాను. శరణాలయాధ్యక్షులు రామదాసుగారి

— తరువాయి 10 పేజీలో



విజయావారి షావుకారులో సుబ్బులుగా నటిస్తున్న క్రొత్త తార శ్రీమతి జానకి

U. S. A. U. S. A.

All Wave
Dry Battery Radios

★

కరెంటులేదని కొరతవద్దు

ముప్పదివత్సరాలు పేరుప్రతిష్ఠలు సంపాదించిన అమెరికాలోని జనరల్ ఎలెక్ట్రిక్ వారి

5 వాల్వుల డ్రై బాటరీ
రేడియోలు

MODEL 1-B 358
**Price Rs. 340/- Net.**

ప్రతి సెట్టుకు 1 సంగరం గ్యారంటీ

సాయినాథన్ & కంపెనీ
Sainathan & Co.
Agents H. M. V. Radios
ట్రంకురోడ్డు — నెల్లూరు

కీ॥ శే॥ శ్రీ దొడ్లా వరదారెడ్డి
మెమోరియల్ డిస్ట్రిక్టు టోర్నమెంటు — బుచ్చిరెడ్డిపాళెం

★★★

5—5—1950 మొదలు

★★

*VolleyBall:*-Sixers and Doubles.
*Badminton:* Fives and Doubles.
Carroms:—Singles and Doubles.

యితరవివరములకు సెక్రెటరీగారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

G. LAKSHMAIAH,
*Tournament Secretary.*

నెల్లూరు స్మాల్‌కాజు కోర్టులో
S. C. No. 576 of 1949

వెంకటగిరి రాజాగారు —వాదిగారు.

1. నెమళ్లపూడి బాలకృష్ణారెడ్డివగైరాలు —ప్రతివాదు.

4.వ ప్రతివాది ఎఱబల్లి కుందరు రామిరెడ్డి, సాకిన్—తిరువరం.
5.వ ప్రతివాది మల్లంటి వెంకటరెడ్డి, సాకిన్—మన్నూరు.
12.వ ప్రతివాది యిద్దుల బిచ్చిరెడ్డి, సాకిన్—కుందరం.
— ఈ ప్రతివాదులకు

కాయారుఅగ్రహారంతాలూకు ఫసలీ 1355—0—7 ఫసలీలకో డి ల్యాండురెవిన్యూ నిల్వ బాకీ రు 423-5-2 లు రాబట్టుకొనుటకు పై దావా దాఖలుకాబడియున్నది. మీరు పైకోర్టువారియెదుట 28-3-50 దిన పగలు 10 గం॥కు హాజరై రెండువారములున్న యెడల తెల్పుకొనవలెను. అట్లు హాజరుకానంతట మీ పరోక్షమందు దావా తీర్మానించబడును.

వ్యాపతి, పురుషోత్తమరావు,
వాదిగారి అడ్వకేటు.

# — విద్యాలయ భవన నిర్మాణ దాతలు —

శ్రీ వేలూరు సంజీవప్పనాయుడు



నూర్ని న్కూలు భవనమునకు 6 వేల రూపాయ లిచ్చినవారు

★

శ్రీ జక్కా బలరామిరెడ్డి



నూర్ని న్కూలు భవనమునకు తండ్రి కోదండరామరెడ్డి పేర 5 వేలు విరాళమిచ్చిరి.

శ్రీ వై. వి. రావు



హాస్టలు భవనమునకు భార్య సరస్వతమ్మ పేర ఒకగదికి 2 వేల రూపాయలు యిచ్చిరి.

★

శ్రీ వేలూరు ఈశ్వరయ్య.



హాస్టలులో ఒకగదికి తండ్రి లక్ష్మయ్య పేర 2,500 రూపాయలిచ్చిరి.



కాకాణి వేణుగోపాల్‌రెడ్డి

వీరు తల్లి రామమ్మగారి పేర హాస్టలులో రెండువేల రూపాయలకు ఒకగది నిర్మించియిచ్చిరి.

★



ఘంటసాల బలరామయ్య: వీరు హాస్టలులో ఒక గదికి 2 వేలు విరాళమిచ్చి సాయపడుటేగాక, కుమార్తె స్వర్గీయ అలివేలు పేర పేటా పేదవిద్యార్థుల నిధికి రూ 116 లు యిచ్చి సాయపడుతున్నవారు.



స్వర్గీయ బెజవాడ చంద్రశేఖర రెడ్డిగారు: నూర్ని న్కూలు భవనములో వీరి పేర గది నిర్మాణార్థం తమ్ముడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 5 వేల రూపాయలు విరాళ మిచ్చిరి.

★



స్వర్గీయ రేబాల పట్టాభిరామిరెడ్డిగారు

నూర్ని న్కూలుభవనంలో ఒకహాలు మూల్యం 15 వేల వాగ్దానంలో వీరు 3 వేలిచ్చిరి. తక్కిన 12 వేలు యిచ్చుటకు వీరి ధర్మపత్ని సుశీలమ్మగారు వాగ్దానంచేసి ధర్మబోధ్యాన్ని పోషించినందుకు ధన్యవాదాలు.



మాజీ విద్యాశాఖమంత్రి శ్రీ అవనాశిలింగం చెట్టియార్ వీరు న్కూలు భవనములకు 9—9—46 తేదీ శంకుస్థాపన గావించిరి



చతుర్వేదుల రామచంద్రయ్యగారు

పేటా 2 వేల రూపాయలనిచ్చి దయచేసి నిధిని సాయపడుతున్నారు.



దివంగతి: ఇందుపూరు వెంకురెడ్డిగారు

నూర్ని న్కూలుభవనము ఒకగదికి 5 వేలు యివ్వసంకల్పించిరి. తదనంతరము వీరిభార్య భర్తగారి సంకల్పాన్ని నెరవేర్పవాగ్దానంజేసినందుకు ధన్యవాదములు

దేశమంతటా ప్రేక్షకాళిని ఆనందపరుస్తూన్న మేటిచిత్రము!




Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press, 170 Thipparajuvari st. Nellore.